తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

11 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 121

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ముగిసిన బతుకమ్మ వేడుకలు

- ఊరువాడ సంబరాలతో వీడ్కోలు
- హైదరాబాద్ సహా పట్టణాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం

హైదరాబాద్,

తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. గురువారం సద్దుల బతుకమ్మతో పండగ ముగిసింది. ఊరూవాడా తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగుతోంది. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి.

-మిగతా 3 లో



## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

- ఏపీకి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు


న్యూఢిల్లీ, కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు,

-మిగతా 3 లో

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు



- అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు
- పార్సి సంప్రదాయాలతో నిర్వహణ
- మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ
- వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు
- అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి




ముంబై,

పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ

-మిగతా 3 లో





## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి

వ్యాపార రంగంలో విలువలకు పట్టం కట్టారని నివాళి

హైదరాబాద్,

ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్

-మిగతా 3 లో

## కొండా సురేఖపై కేటీఆర్ దావా

- నాగార్జున కేసులో సురేఖకు కోర్టు నోటీసులు



హైదరాబాద్,

మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరపు న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు దీనికి సంబంధించిన

-మిగతా 3 లో

## కష్టకాలంలో భారత్ సహకారం మరువలేం



- మాల్దీవులకు భారత్ అండగా నిలిచింది
- ప్రకటన విడుదల చేసిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

మాలె,

భారత్ అందించిన ఆర్థిక సహాయం, స్థిరమైన మద్దతుకు మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా క్లిష్టసమయంలో అండగా ఉన్నారంటూ వెల్లడించారు. ఈ మేరకు మీడియా ప్రకటన విడుదల చేశారు. ఐదురోజుల భారత్ పర్యటనను ముగించుకొని స్వదేశానికి

-మిగతా 3లో




## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...

- చీకటి తరవాత వెలుగు తప్పదు
- విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష
- మోపిదేవికి ఏం అన్యాయం చేశానని వెళ్లాడు
- రేపల్లె నియోజకవర్గ సమీక్షలో జగన్

అమరావతి,

కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని వైకాపా అధినేత జగన్ చెప్పుకొచ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉందని పేర్కొన్నారు.రేపల్లె నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్

-మిగతా 3 లో



## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోన్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్-ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక

-మిగతా 3 లో

# ఏపీకి వెళ్లండి..




- ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్ తదితరులకు షాక్
- పలువురు ఐఎఎస్‌లను ఎపికి కేటాయింపు
- వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు

హైదరాబాద్,

తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం

-మిగతా 3 లో



## ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

దాదాపు రూ.2000 కోట్లు ఉంటుందని అంచనా

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. రమేష్ నగర్‌లో 200 కిలోల కొకైన్‌ను స్పెషల్ సెల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన కొకైన్ విలువ దాదాపు రూ.2000 కోట్లు ఉంటుందని వెల్లడించారు. జీపీఎస్ ద్వారా డ్రగ్స్ స్మగ్లర్స్‌ను కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు.. పక్కా ప్లాన్ ప్రకారం ఇవాళ పశ్చిమ ఢిల్లీలోని రమేష్ నగర్‌లో సోదాలు చేసి పెద్ద ఎత్తున డంప్ చేసిన కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. తమ రాకను

-మిగతా 3లో

## తిరుమలలో బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

సూర్యప్రభ వాహనంపై ఊరేగిన స్వామి



**తిరుమల,**
శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటి వల్ల పెరిగే చెట్లు, చంద్రుడు, అతని వల్ల పెరిగే సముద్రాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుని దర్శనం వల్ల ఆరోగ్య, విద్య, ఐశ్వర్యం, సంతానం వంటి ఫలాలు భక్తకోటికి సిద్ధిస్తాయని నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం మలయప్పస్వామి వారు చందప్రభ వాహనంపై విహరించి భక్తకులకు అభయమివ్వనున్నారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చందప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది.

## పాక్‌లోనే అత్యధిక 'మరణశిక్షలు'

ప్రపంచవ్యాప్తంగా 26 శాతం ఇక్కడే



**ఇస్లామాబాద్:** మరణశిక్షలు విధించడంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ అగ్రగామిగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు ఎదుర్కొంటున్న వారిలో 26శాతం ఇక్కడే ఉన్నట్టు తాజా నివేదిక వెల్లడించింది. మొత్తంగా 2024 నాటికి పాకిస్థాన్‌లో 6161 మంది దోషులు మరణశిక్షను ఎదుర్కొంటున్నారని తెలిపింది. 'పాకిస్థాన్‌లో మరణశిక్షలు' పేరుతో లాహౌర్ కేంద్రంగా పనిచేసే జస్టిస్ ప్రాజెక్ట్ పాకిస్థాన్ (జేపీపీ) అనే న్యాయసేవల స్వచ్ఛంద సంస్థ వార్షిక నివేదికను విడుదల చేసింది. గతేడాది వరకు ఉన్న మరణశిక్షల సంఖ్య 2024 నాటికి 6161కి పెరిగిందని తెలిపింది. ఇటువంటి ఖైదీలు అత్యధికంగా పంజాబ్ ప్రావిన్సులోనే అత్యధికంగా 2505 మంది ఖైదీలు మరణశిక్ష ఎదుర్కొంటుండగా.. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో 2,311 మంది మరణశయ్యపై ఉన్నట్టు తెలిపింది.ప్రపంచవ్యాప్తంగా విధిస్తోన్న మరణశిక్షల్లో ఇది 26శాతమని, ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు అమలవుతున్న వాటిలో 13శాతం ఇక్కడేనని తాజా నివేదిక పేర్కొంది. 2004 నుంచి ఇప్పటివరకు 4,500 మందికి మరణశిక్ష విధించిందని, కనీసం రోజుకు ఒకరికి ఈ శిక్ష పడుతుందని తెలిపింది.

## తేనటీగల దాడిలో తండ్రి మృతి

-కొడుకు తదితరులకు తీవ్ర గాయాలు

-చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు



**జన్నసిరిసిల్ల,**
తండ్రీకొడుకులపై తేనెటీగలు దాడి చేయగా..దవాఖానలో చికిత్స పొందుతూ తండ్రి మృతిచెందాడు. కొడుకుతోపాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో గురువారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. స్తంభంపల్లి గ్రామానికి చెందిన కందాడి లచ్చిరెడ్డి(61), కందాడి నవీన్‌రెడ్డి తండ్రీకొడుకులు. లచ్చిరెడ్డి రోజువారీ మాదిరిగా గురువారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. పత్తి చేను వద్ద వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడ ఓ చెట్టుకు ఉన్న తేనెటీగ తెట్టెపై చెట్టు కొమ్మ విరిగిపడడంతో తేనెటీగలు లేచాయి. సమీపంలో ఉన్న రైతులు కందాడి లచ్చిరెడ్డి, కందాడి నవీన్‌రెడ్డి, అల్లూరి రవీందర్‌రెడ్డి, నోముల రాజిరెడ్డితోపాటు కూలీ సుభాష్‌పై దాడి చేశాయి. స్థానికులు వెంటనే వీరిని వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ లచ్చిరెడ్డి మృతిచెందాడు. మిగిలిన రైతులు చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. కొడుకు నవీన్‌రెడ్డి పు÷-టటెడు దుఃఖంతో దవాఖాన నుంచి ఇంటికి వచ్చి తండ్రి లచ్చిరెడ్డి అంత్యక్రియలు నిర్వహించాడు. కాగా, పండుగ పూట తేనెటీగల దాడిలో రైతు మృతి చెందడంతో స్తంభంపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంచెలంచెలుగా ఎదిగిన రతన్ టాటా

-దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన

-ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి

-ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం



**ముంబై,**
రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్టక్చ్రరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో-చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు. 1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ ఛైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని ఛైర్మన్ చేశారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో-డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు. 991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

# గ్రూప్-1 పరీక్షలకు వర్గీకరణ వర్తింపచేయాలి

-అప్పుడే సిఎం రేవంత్‌ను నమ్ముతాం: మందకృష్ణ



**హైదరాబాద్,**
మాదిగలను నమ్మించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ప్రకటనలు చేసినా, నమ్మే పరిస్థితి లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండానే 11వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణ వర్తింపజేస్తామని చెప్పి, అమలు చేయకుండానే టీచర్ పోస్టులు భర్తీ చేశారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి శాసనసభలో చెప్పిన మాటలకే విలువలేదని విమర్శించారు. శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తామంటే అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వమే కాదు.. రేవంత్ ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోందని ఆరోపించారు. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు వర్గీకరణ వర్తింపజేయాలని.. లేదంటే వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 పరీక్ష నిర్వహించాలని, గ్రూప్-3 పరీక్షలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-4 ఫలితాలు ఇప్పటికే 16 నెలలు ఆగాయని, వర్గీకరణ జరిగే వరకు మరో 2 నెలలు వాయిదా వేయాలని కోరారు. ఈ నెల 16న వరంగల్‌లో భారీ సమావేశం నిర్వహిస్తామన్న ఆయన.. ఆ సమావేశంలో అన్ని కమిటీల సభ్యులు పాల్గొంటారని అన్నారు. ఇప్పటివరకు ఆవేదనతోనే నిరసన చేశామని.. ఇకపై తమ ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# నోబెల్ సాహిత్యం విజేతగా దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్

**స్టాక్‌హోం,**
దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్‌ను సాహిత్యంలో నోబెల్ బహుమతి వరించింది. గత మూడు రోజులుగా సైన్స్ విభాగాల్లో బహుమతులు ప్రకటిస్తున్న నోబెల్ బృందం వరుసగా గురువారం సాహిత్యంలో ఈ అవార్డును ప్రకటించింది. చారిత్రక గాయాలను ఎదుర్కొంటూ, మానవ జీవితంలోని దుర్బలత్వాన్ని బట్టబయలు చేసే హృద్యమైన కవిత్వానికి నోబెల్ బహుమతి లభించింది. కాగా, దక్షిణ కొరియా రచయిత నోబెల్ బహుమతికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. 53 ఏళ్ల హాన్ కాంగ్ 1993లో 'లిటరేచర్ అండ్ సొసైటీ' అనే మ్యాగజైన్‌లో అనేక కవితలను ప్రచురించడం ద్వారా తన వృత్తిని ప్రారంభించింది. 1995లో 'లవ్ ఆఫ్ యెయోసు' అనే చిన్న కథా సంకలనంతో ఆమె గద్య ప్రవేశం జరిగింది, ఆ తర్వాత అనేక ఇతర గద్య రచనలు, నవలలు మరియు చిన్న కథలు రెండూ వచ్చాయి. 2016లో 'ది వెజిటేరియన్' అన్న నవలకు అంతర్జాతీయ బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్నారు. మాంసాహారం మానేయాలని మహిళ తీసుకున్న నిర్ణయం వల్ల కలిగిన వినాశకరమైన పరిణామాలను ఈ నవల వివరిస్తుంది. సాహిత్యంలో నోబెల్ బహుమతిని 1901 నుండి ప్రదానం చేస్తున్నారు, సంవత్సరాలుగా 120 మంది గ్రహీతలతో. మొత్తం 116 సార్లు అవార్డు అందించబడింది, వారిలో 103 మంది పురుషులకు మరియు 17 మంది మహిళలకు మాత్రమే ఉన్నారు ? ఇది బహుమతి చరిత్రలో కొనసాగిన అద్భుతమైన లింగ అసమానత.అమెరికన్లు విక్టర్ అంబ్రోస్ మరియు గ్యారీ రువ్కున్ అక్టోబర్ 7న మెడిసిన్ బహుమతిని గెలుచుకోవడంతో నోబెల్ ప్రకటనలు ప్రారంభమయ్యాయి. జాన్ హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ హింటన్ మంగళవారం ఫిజిక్స్ నోబెల్ గెలుచుకున్నారు. బుధవారం, నవల ప్రోటీన్‌లను డీకోడ్ చేయడానికి మరియు రూపకల్పన చేయడానికి శక్తివంతమైన పద్ధతులను కనుగొన్న ముగ్గురు శాస్త్రవేత్తలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. నోబెల్ శాంతి బహుమతిని రేపు ప్రకటించనున్నారు. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అక్టోబర్ 14న ప్రదానం చేయనున్నారు. 1901 నుండి ప్రతి సంవత్సరం శాస్త్రాలు, సాహిత్యం, శాంతిలో సాధించిన విజయాలకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నారు. డైనమైట్‌ను కనిపెట్టిన స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వీలునామా మేరకు ఈ బహుమతిని ఏర్పాటు చేశారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

(మొదటి తరువాయి)

అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని



జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు. రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్దతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్థివ దేహం వద్ద పార్శీ, మస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# ముగిసిన బతుకమ్మ వేడుకలు

(మొదటి తరువాయి)

సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి రమణీ యకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకున్నారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు.

# ఏపీకి వెళ్లండి..

(మొదటి తరువాయి)

ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు కేటాయించాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ పోస్టుతోపాటు పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి కాటా అమ్రపాలికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ షాక్ ఇచ్చింది. తనను తెలంగాణ క్యాడర్‌లోనే కొనసాగించాలని పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. ఆమెను విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిచారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో జాయినవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన అమ్రపాలి తనను తెలంగాణ స్థానికత ఉన్న అధికారిగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిని తోసి పుచ్చారు. ఖండేకర్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ఆమె ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కే చెందుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నిబంధనల ప్రకారం విభజించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి,క్యాట్‌కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ ఏపీలో సీఎస్‌గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిదేనని

# ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి తరువాయి)

ముందే పసిగట్టిన నిందితులు లండన్?కు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఇదే వారంలో ఢిల్లీలో రూ.5,600 కోట్ల విలువైన 500 కేజీల కొకైన్ పట్టుబడిన విషయం తెలిసిందే. దీంతో వారం వ్యవధిలోనే దేశ రాజధానిలో రూ.7,000 కోట్ల విలువైన కొకైన్ పట్టుబడింది. ఇవాళ పట్టుబడిన కొకైన్?కు ఇంతకు ముందు దొరికిన డ్రగ్స్?కు లింక్ ఉందని అధికారులు వెల్లడించారు. వారం వ్యవధిలోనే రూ.7,500 కోట్ల విలువైన 762 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేశామని.. దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ రవాణా ఇదేనని అధికారులు తెలిపారు. ఈ భారీ కొకైన్ రవాణా వెనుక అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ సిండికేట్ హస్తం ఉందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రగ్ సిండికేట్ -భారత్?లోని ఢిల్లీ, ముంబైలలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. వీరికి- దుబాయ్‌తో కూడా లింకులు ఉన్నాయని పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

(మొదటి తరువాయి)

2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.

## కొండా సురేఖపై కేటీఆర్ దావా

(మొదటి తరువాయి)

పిటిషన్ దాఖలు చేశారు. భారాస నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. కొండా సురేఖపై ఇప్పటికే ప్రముఖ సినీనటుడు నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. ఇదిలావుంటే నాగార్జున పిటిషన్ ఆధారంగా మంత్రి కొండా సురేఖకు నాంపల్లికోర్టు నోటీసులు జారీ చేసింది. తన కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాంటూ ఈనెల 8న కోర్టును కోరారు నాగార్జున. అలాగే వాంగ్మూలం కూడా ఇచ్చారు. సాక్షిగా సుప్రియ వాంగ్మూలాన్ని కోర్టు రికార్డు చేసుకుంది. ఆపై ఈరోజుకు విచారణను వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 23కు నాంపల్లి కోర్టు వాయిదా వేసింది.

## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా రతన్ టాటా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు రేవంత్. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు.

## కష్టకాలంలో భారత్ సహకారం మరువలేం

(మొదటి తరువాయి)

చేరుకున్న సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ముయిజ్జు భారత్‌లో అధికారిక పర్యటన చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. రెండుదేశాల మధ్య స్నేహం, భాగస్వామ్యం బలోపేతం అయ్యే విధంగా ఈ చర్చలు జరిగాయని ముయిజ్జు తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. మోదీ-ముయిజ్జు భేటీ సందర్భంగా మాల్దీవుల అవసరాలకు దిల్లీ ప్రాధాన్య మిచ్చింది. భారత్, మాల్దీవుల బంధం శతాబ్దాలనాటిదని వ్యాఖ్యానించిన మోదీ.. ప్రతి సంక్షోభంలోనూ ఆ దేశానికి తొలుత ఆపన్నహస్తం అందిస్తున్నది దిల్లీయేనని గుర్తుచేసిన సంగతి తెలిసిందే. మాల్దీవులకు తాజాగా 40 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. భారత్ సహకారంతో మాల్దీవుల్లో తలపెట్టిన పలు ఇతర అభివృద్ధి ప్రాజెక్టులనూ మోదీ, ముయిజ్జు సంయుక్తంగా ప్రారంభించారు. ఎగ్జిమ్ బ్యాంకు సౌజన్యంతో నిర్మించిన 700 సామాజిక గృహ యూనిట్లను ఆ దేశానికి భారత్ అప్పగించింది. విదేశీ మారక నిల్వల కొరతను అధిగమించడంలో మాల్దీవులకు దోహదపడేలా ఆ దేశంతో కరెన్సీ మార్పిడి ఒప్పందాన్ని దిల్లీ కుదుర్చుకుంది .తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ అని వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు.

## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...

(మొదటి తరువాయి)

రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగలరన్నారు. చంద్రబాబులా అబద్దాలు ఆడలేకపోయామని విమర్శించారు. చంద్రబాబు అబద్దాలతో పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్దాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగుతారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హయాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నారని అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని.. ప్రజలను అబద్దాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడి మోపిదేవి వెంకట రమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## సోమలింగమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణం 7-వార్డు (బాపూజీ నగర్) కు చెందిన పందగ సోమలింగమ్మ ఇటీవలే మరణించారు.. కాగా గురువారం సోమలింగమ్మ పెద్దకర్మ వారి స్వగృహము బాపూజీ నగర్ నందు కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట కార్మిక విభాగం పట్టణ అధ్యక్షులు ఐల వెంకన్న బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, వినాయకరావు, మొండికత్తి లింగయ్య, గౌతమ్ కుమార్, కొత్త మర్రెడ్డి సంకబుడ్డి సత్యం, కాసోజు సత్యనారాయణ చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..

## పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షుడుగా సుదర్శన్ రెడ్డి ఎన్నిక పై హర్షం

**-శుభాకాంక్షలు తెలియ చేసిన జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుడూ గౌరవ సలహాదారుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి కి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడిగా,ప్రోగ్రెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా ఎన్నికైన మిర్యాలగూడ ఉపాధ్యాయుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి కి మంగళవారం హైదారాబాద్ శామీర్ పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పిఆర్టియు నూతన కమిటీ ఎన్నిక పత్రాలనుతెలియజేశారు. మిర్యాలగూడ వాసి అయ్యిన సుదర్శన్ రెడ్డి యన్.యస్.పి క్యాంపు మిర్యాలగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని, మనస్పూర్తిగా ఉభయ తెలుగు రాష్ట్రాల జనయత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు,మిత్రులు శ్రేయోభిలాషులు సుదర్శన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## డీఎస్పీ రాజశేఖర్ రాజు చేతుల మీదుగా నేరేడు కొమ్ము మీనా కు సన్మానం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ, శాంతినగర్‌కు చెందిన నేరేడుకొమ్ము మీనా ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో బీసీ ఏ విభాగంలో స్కూల్ అసిస్టెంట్ హిందీ మరియు లాంగ్వేజ్ పండిట్ హిందీ ఉపాధ్యాయురాలిగా మొదటి ర్యాంకు సాధించి, మహిళలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా, గురువారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆమెను సన్మానించారు.మీనా తన విజయానికి ప్రధాన కారణాలు అత్తమామల ప్రోత్సాహం మరియు తన లక్ష్య సాధనకు కట్టుబాటుగా ఉన్న తన తపన అని తెలిపారు. 2007లో నగేష్‌తో వివాహం అనంతరం, భర్త ప్రోత్సాహంతో డిగ్రీ పూర్తి చేసి హిందీ పండిట్ పట్టా పొందారు. 2011లో టెట్ రాసి అర్హత సాధించి, 2012 డీఎస్సీ లో ఒక్క మార్కుతో ఉద్యోగాన్ని కోల్పోయినప్పటికీ, పోటీ పరీక్షల్లో లక్ష్యం సాధించాలనే ఆత్మవిశ్వాసంతో 2017లో కేజీబీవీ సీఆర్ టీగా ఎంపికై తిరుమలగిరిసాగర్లో పనిచేశారు. మీనా కృషి ఫలితంగా, ఆమె పిల్లలను అత్తమామల వద్ద ఉంచి ఉద్యోగంలో కొనసాగి, ఇటీవల డీఎస్సీ రాసి రెండూ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హిందీ భాష ప్రాధాన్యతను గుర్తించి, సత్యనారాయణ సూచనతో హిందీలో డాక్టరేట్ చేయడం ద్వారా ఆమె తన కెరీర్‌లో మరింత ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో, డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆమె సాధనను ప్రశంసిస్తూ, ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన మీనా పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు.

# విద్యతో మంచి భవిష్యత్తు సాధ్యం,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**-అనాథలనే భావన మనస్సు నుండి తీసివేయాలి**

**-జిల్లా యంత్రాంగం మీతో ఉన్నారనే ధైర్యంతో ముందుకు సాగాలి**

**-బాలసదనం పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మనం బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న అనంతరం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బాలసదనంలో ఉన్న 27 మంది పిల్లలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ఖమ్మం నగరంలో కావేరి రెస్టారెంట్ లో డిన్నర్ కు తీసుకొని వెళ్ళారు.ఈ సందర్భంగా పిల్లలతో కలెక్టర్ సరదాగా గడిపారు.అనాథ అనే భావన తొలగించుకోవాలని, ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో రాణించేందుకు అన్ని అవకాశాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం విద్యపై శ్రద్ధ పెట్టాలని, మనం ఇప్పుడు బాగా చదువుకుంటే మంచి స్థాయికి చేరుకొని ఆనందమైన జీవితం గడపవచ్చని, నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. బాల సదనంలోని పిల్లలంతా గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ,సహకారాలు జిల్లా యంత్రాంగం అందజేస్తుందని తెలిపారు. చారిత్రాత్మక ప్రదేశాలు, చరిత్రకలిగిన, విజ్ఞాన, పరిశోధకమైన ప్రాంతాలు, ఆహ్లాదకరమైన విహారయాత్రల సౌకర్యాలకు కల్పిస్తామని మీకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని పిల్లలకు కలెక్టర్ భరోసా కల్పించారు. అనంతరం రెస్టారెంట్ లో పిల్లలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**
ఈ నెల 12 వ తేదిన శనివారం అశ్వరావుపేట పామయిల్ ఫ్యాకటరీ లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గంటకు 31 టన్నులతో 2.5 మెగావాట్ల సామర్థ్యంతో అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించినటువంటి పవర్ ప్లాంట్ పండుగ రోజున రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫెడ్ టీమ్ మరియు జిల్లా యంత్రాంగ పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రైతులందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ పవర్ ప్లాంట్ ప్రారంభించడం ద్వారా ఆయిల్ ఫ్యాక్టరీని ఇంకా విస్తరింప చేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో జిల్లాలో ఇంకా పెద్ద ఎత్తున పామాయిల్ సాగు తో ముందుకు సాగడానికి ఈ పవర్ ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. దసరా పండగ రోజున ఈ పవర్ ప్లాంట్ ను ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని, జిల్లాలోని రైతులందరూ ఈ దసరా పండుగ మా అందరితో కలిసి జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ ఇంచార్జ్ అధికారి కే కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ బాలకృష్ణ, ఆయిల్ ఫెడ్ టీమ్ సభ్యులు మరియు రైతులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బండతపురంలో బతుకమ్మ సంబరాలు



**తరంగాలు ప్రతినిధి వర్ధన్నపేట:**
మండల కేంద్రంలోని బండౌతపురం గ్రామంలో చివరి రోజైనా తొమ్మిదవ రోజును సద్దుల బతుకమ్మగా నిర్వహిస్తారు .గౌరమ్మకునువ్వులు పెసర్లువేరుశెనగలు పెరుగన్నం బియ్యంతో చేసిన సత్తిపిండి పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పిస్తారు మహిళలంతా ఆడి పాడిన తర్వాత కాలువల్లో కుంట్లలలో చెరువులో నిమజ్జనం చేస్తారు. ఎనిమిది రోజులతో పోలిస్తే 9వ రోజు పేరుచేబతుకమ్మ చాలా పెద్దగా ఉంటుంది.9వ రోజు సాగే సద్దుల బతుకమ్మ చూసేందుకు ఊరు వాడంత ఒకచోటకు చేరుతారు. మహిళలు అందరూ ఉదయాన్నే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకొని ప్రకృతిలో దొరికే పూలన్నింటినీ తెచ్చుకొని బతుకమ్మను పేరుస్తారు.

## మోటకొండూరు మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం వద్ద శ్రీదుర్గాదేవి నవరాత్రోత్సవలు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం వద్ద శ్రీదుర్గ దేవి నవరాత్రోత్సవాలలో బాగంగా గురువారం రోజు చండీయాగాన్ని నిర్వహించడం జరిగింది. అశేష భక్తజన మధ్య ఈ యాగాన్ని వేద బ్రాహ్మణ పురోహితుల మంత్రాలతో నిర్వహించడం జరిగింది. ఈ చండీయాగంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, బాల్ద పాండు, భూమండ్ల సత్యనారాయణ, బుగ్గ కుమార్, మరుమాములా సదాశివుడు, బుగ్గ దానయ్య, మాలధారణ భక్తులు, హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం నాయకులు జన్నపాల శేఖర్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం నాయకులు జన్నపాల శేఖర్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవాని మాలధారణ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో బుధవారం ప్రముఖపారిశ్రామికవేత్త ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత వెలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ఆడపడుచులకు బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. గ్రామంలోని మహిళలకు ఆడపడుచులకు బతుకమ్మ సంబరాలను ఆటపాటలతో కళాకారులతో పాటలు నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా పైల్వాన్ పురం గ్రామంలో గ్రామ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజల సాధక బాధకాలనూ చూస్తూ తన వంతు సహాయంగా సహకరిస్తూ వృద్ధులకు,అకాల మృతి చెందిన వారికి తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తూ ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ ఆడపడుచులు మహిళలు పిల్లలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాన్సీరామ్ 18వ వర్ధంతి

## -బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహణ




**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** బీఎస్పీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాన్సీరామ్ 18వ వర్ధంతి వేడులలు నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల రామచంద్రు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నర్సంపేట ఇన్చార్జ్ అధ్యక్షులు బుర్రి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాలినడకలో ఉన్నప్పుడు అగ్రకులాలు సైకిల్ మీద తిరిగితే మన పిల్లలకు పెండ్లి చేసి అల్లుళ్ల కట్నం కింద అప్పుచేసి సైకిల్ పెట్టేవాళ్ళం ఆ టైంలో వారు బైకులు, మోటర్ సైకిల్ మీద తిరిగారు. మోటార్ సైకిల్ ఫైనాన్స్ లో తిరిగే సమయానికి అప్పుడు ఏడు శాతం ఉన్నవారు కార్లలో తిరిగారు.బహుజనునికి కారు అనే ఆలోచన రాకముందుకే విమానం ఎక్కి విదేశాలకు పోయి కోట్లాది రూపాయల సంపాదించి అధిక సంపన్నులు అవుతున్నారు కానీ ఎంతో కాలంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు జీవితాలు మాత్రం మారడం లేదు.ఎందుకంటే సంపద అధికారం మొత్తం ఏడు శాతం అగ్రకులాల చేతిలో ఉండటం వల్ల రాజ్యాధికారానికి ఎస్సీ,ఎస్టీ, బీసీలకు అందకుండా ఈ అగ్రకులాలు అడ్డుపడి మనలా బానిసలుగా చేస్తున్నారు. కాబట్టి ఎస్సీ,ఎస్టీ,బీసీలు రాజ్యాధికార దిశగా పోరాటం చేసి రాజ్యాధికారం సాధించుకుంటేనే తప్ప మన బ్రతుకులు మారాయని తెలియజేస్తూ కాన్సీరామ్ మనకు రాజ్యాధికారం సాధించి చూపించాడు. ఒక రాష్ట్రంలో అలాగే దేశవ్యాప్తంగా మనం ఆ మార్గంలో నడుస్తూ ఆ మహనీయుడు చెప్పిన మాటలు చదువుతూ ఆ మార్గంలో నడిచి రాజ్యాధికారాన్ని సాధిస్తే మన భవిష్యత్ తరాలకు మార్పు జరిగే అభివృద్ధిలోకి వస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ ఉపసర్పంచి తనుగుల రవీందర్,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు తనుగుల దేవేందర్,కుల సంఘ అధ్యక్షులు ఐత కర్ణాకర్,మాజీ అధ్యక్షులు తనుగుల రాజు, గౌర్రె రాములు, జినుకల యాకయ్య ముదిరాజు,జవాజి శ్రీనివాస్ ముదిరాజ్,బుర్రి ఆంజనేయులు,తనుగుల ప్రభాకర్,తనుగుల శ్రీను,తనుగుల రమేష్, బుర్రి కరుణాకర్,బుర్రి భాస్కర్,బుర్రి బాబు,తనుగుల సుడిగాడు, తనుగుల శ్రీరామ్ మూర్తి, తనుగుల సదానందం,తనుగుల సుధాకర్,తనుగుల శ్రీను,బుర్రి దాసు,తనువుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి బతుకమ్మ నిదర్శనం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ శాంతినగర్ లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగలో కాలనీ నివాసులు మరియు మారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బీసీ సంఘం జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి మరియు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. రంగురంగుల పూలతో ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ మహిళల శక్తిని మరియు సహనాన్ని ప్రతిబింబిస్తుంది, అని తెలియజేశారు. అంతేకాక బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను మరియు విశిష్టతను వివరించి, మహిళల కోసం ఇలాంటి పండుగలు జరుపుకోవడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు. తెలుగింటి ఆడపడుచులు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు, అని అన్నారు. ఈ పండుగ ఆడపడుచులకు బహుమతులు అందించడం ద్వారా వారి వ్యక్తిత్వాన్ని ఉల్లాసంగా భావించడానికి, భవిష్యత్తులో వారి ప్రగతిని దృష్టిలో ఉంచుకొని మేము ఇవి జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం మహిళా శక్తిని, సాంస్కృతిక పరిమితులను పండుగ మనోహరతలో కట్టి ఉంచడానికి ప్రత్యేకంగా జరుగుతుంది.

## ఏసిపి ని కలిసిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం

### -వాస్తవాల వెల్లడి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గత రెండు రోజులు క్రితం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు పై ఓ జర్నలిస్టు యూనియన్ కు చెందిన కొందరు వ్యక్తులు ఖమ్మం ఏసిపి రమణమూర్తికి సత్య దూరమైన ఫిర్యాదు చేశారు.సమాచారం తెలుసుకున్న టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి,జాతీయ నాయకులు వి.సాంబశివరావు ల తో కూడిన 70 మంది జర్నలిస్టుల బృందం గురువారం వాస్తవాలతో కూడిన వినతి పత్రాన్ని ఏసిపి రమణమూర్తి కి అందజేశారు. 320 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రావాలన్న యోచనలో యూనియన్లకు అతీతంగా కలిసి పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుందని,చిన్న చిన్న అంశాలను పరిగణంలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని,సమిష్టిగా కలిసి ఇరు వర్గాలు పని చేసుకోవాలని ఏసిపి రమణమూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో అమ్మ టీవీ బ్యూరో ఇంచార్జ్ మందుల ఉపేందర్,ఆర్ టీవీ బ్యూరో ఇంచార్జ్ ఉదయ్,ప్రైమ్ 9 బ్యూరో రజనీకాంత్,సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీని తక్షణం విడుదల చేయాలి.

### -రూరల్ మండల సమితి సమావేశంలో పోటు ప్రసాద్




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని వర్తింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు.రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సర ధోరణిని అవలంభిస్తుందని ఇది సరైంది కాదన్నారు.ఖమ్మం రూరల్ మండల మీ సమితి సమావేశం గురువారం చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది.ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల లోపు ఉన్న రుణమాఫీ విషయంలో ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని ప్రసాద్ కలిపారు. రెండు లక్షల లోపు ఉన్న రుణాలను తక్షణం మాఫీ చేయడంతో పాటు ఆపై రుణాలకు సంబంధించి తక్షణం ప్రభుత్వం ప్రకటన చేయాలని ప్రసాద్ కోరారు. రైతాంగ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పైలెట్ ప్రాజెక్టు పేరుతో రేషన్ కార్డులు మరింత అలస్యం అవుతున్నాయని, పదేళ్లుగా గత ప్రభుత్వం చేషన్ కార్డులు అవ్వలేదని ఇప్పుడు కూడా పది నెలలుగా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. జిల్లాలో సిఎంఆర్ కుంభకోణం విషయంలో ప్రభుత్వం తాత్సర వైఖరిని ప్రదర్శిస్తూ అక్రమార్కుల పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తుందని ప్రసాద్ ఆరోపించారు. కోట్లాది రూపాయల ప్రజా ధనం పక్కదారి పట్టిన నాలుగేళ్లుగా అధికార యంత్రాంగం ఎందుకు ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందో అర్థం కావడం లేదన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే తామే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించాడు.కమ్యూనిస్టు పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ శాఖలు ఏర్పాటు చేసేంచుకు కృషి చేయాలని ప్రసాద్ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా,జిల్లా సహాయ కార్యదర్శి వండి సురేష్,రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి,మిడికంటి వెంకటరెడ్డి.నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఉన్నం రంగారావు,పగళ్ల వీరభద్రం,యడ్లపల్లి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు/ నర్సంపేట: ఆర్సీ :** నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో బక్కి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ జెడ్పిటిసి బక్కి కవిత అశోక్, బక్కి రాజేందర్, బక్కినరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మ రెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట ఏ జి పి బండి శివ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,మామిళ్ల మల్లారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్,కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్,షైక్ షబ్బీర్,పోలిశెట్టే బాను,చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, నాయకులు తంశెట్టి సాంబయ్య,వడ్డే సురేష్,బక్కి కుమారస్వామి,పున్నం శ్రవణ్ రెడ్డి,పోకల ముని మామిళ్ల చిన్న మల్లారెడ్డి, దాసరి సంపత్,అనుముల సోమిరెడ్డి, కన్నె వెంకన్న, మహిళా సంఘం అధ్యక్షురాలు నల్లపు సరూప, దొంగరి స్వర్ణ,నర్సింగ్ విజయ,తదితరులు పాల్గొన్నారు.

## పూల శిఖరం పులిగిల్ల ఆనందపరవశం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** తెలంగాణపూలపండుగ సద్దుల బతుకమ్మను కీర్తికరిస్తూ,ఒక్కొక్క పువ్వుతో పేర్చిన బతుకమ్మ అందాలు తలతల మెరిసిన తంగేడు పూల వన్నెలు తెలంగాణ మాగాణి నంతా పూల శిఖరాల్లా మార్చినట్లుంది.అద్భుత శిల్పకారులు నగిషీ లు చెక్కినట్టు వైవిధ్యరీతులలో అందానికి అందంతెచ్చే వర్ణ శోభితంతో సింగారించుకుంటూ ఆడబిడ్డల ఆరాధ్యంగా కోట్లాది ప్రజల దైవంగా కొలువైనట్లుంది.పూలతో కొలచి పాటలతో తలచి ఆటలతో అలసి బారులు తీరిన బంతిపూల బతు కమ్మల పుష్పరీతుల గుమ గుమలతో వాకిల్లన్నీ పూతోటలతో పులకరించినట్టుంది. ప్రకృతిలో పురుడు పోసుకుని,ప్రకృతిలో కలిసిపోతూ అణువణువూ పర్యావరణహితంగా పునీతం చేసినట్లుంది.ఉయ్యాల పాటలతో ఉత్సాహంగా ఊగిపోయే ఆటలతో ఆడుకుంటూ పాడుకుంటూ వేడుకుంటూ కదులుతున్న పూల వనం లా ఉంది. తీరొక్క పూలతో తీరొక్క రీతిలో,వలయాకార రంగులహరివిల్లులు, భువిపైఆవిష్కరించినట్లు,సీతాకోకచిలుకల గుంపుల శిఖరాల గూడు కట్టుకున్నట్లు ఉంది.ఆటచిలుకాలారా పాట చిలుకలారా అంటూ,అంబరాన్ని అంటే సంబరాల బతుకమ్మలు,బంగారు పూలు పసిడి వర్ణాలు,పున్నమి చంద్రునిలా వెన్నెల్లో విహరిస్తున్నట్లు ఉంది.బంతిపూల బంగారంతో సీతమ్మ జడల సింగారంతో సన్నజాజుల సౌందర్యంతో కట్ల పూల కనువిందుతో తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేస్తున్నట్లుంది.ఒక్కొక్క పూల వరుసల దొంతరలు ఒక్కొక్క జిల్లాల వైభవాన్ని చాటుతూవిశ్వంలో వెలుగుతున్న తెలంగాణ స్వరాష్ట్రంలా ఉంది.దేశాలు దాటి ఖండాలెన్నో దాటి ప్రపంచ ప్రజల హృదయాల్లో నిలిచి గిన్నీసు రికార్డు ఎక్కిన బతుకమ్మ తల్లి నీకు జన్మనిచ్చిన మా తెలంగాణ తల్లికి వందనం,అభివందనం.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు, పిల్లలు ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి.తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ లింగంగౌడ్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ వైర్ల దొంగలను గుర్తించి కఠినంగా శిక్షించాలి

**-సిపిఎం డిమాండ్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జాలకాలువ గ్రామ పరిసర ప్రాంతాల్లో మోటార్ల వైర్లను దొంగిలిస్తున్న దొంగలను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెలరాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జాలుకాలువ పరిధిలోని వ్యవసాయ భూముల్లో మరియు ధర్మారెడ్డి పల్లి కాలువ వెంట మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్లను అనేక సందర్భాల్లో గుర్తుతెలియని దుండగులు దొంగిలిస్తున్నారని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఒకే పంటలో ఇప్పటికి మూడుసార్లు ఈ రకంగా వైర్ల దొంగతనానికి పాల్పడ్డారని పోలీసు యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం దీనిపై దృష్టి పెట్టి దొంగల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని వారి రాకపోకలను గుర్తించి వెంటనే దోషులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు సి ఎన్ రెడ్డి,అభితేజ్ రెడ్డి

**-పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి ఎన్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం శివాజీ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సీఎన్ రెడ్డి అతని కుమారుడు చిట్టెడి అభితేజ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు షష్టి సతీష్, ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్, ప్రధాన కార్యదర్శి తోట శేఖర్,మైసాలహరీష్ కమిటీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించిన వయోవృద్ధుల సంఘం సభ్యులు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**



సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా చెన్నారావుపేట గ్రామంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఊరిలోని మెయిన్ రోడ్ లను శుభ్రంగా ఊడ్చి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కవి, సంఘ సభ్యులు కంది నారాయణరెడ్డి, వరంగంటి మల్లయ్య, పత్తి సంజీవరెడ్డి వరంగంటి కమారస్వామి, గట్ల కృష్ణ, ములుక అయిలయ్య, సిద్ధ కుమారస్వామి,తాళ్లపల్లి కొమ్మలు,కాసుల ఉపేంద్ర చారి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన షేక్ మీరావలి కూతురు వివాహం దామరచర్ల మండల కేంద్రంలో గల లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొనినూతనవధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జడ్పిటిసి ఆంగోతు లలిత హాథిరాం నాయక్, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, మాజీ ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, పిల్లి సింగన్న చెన్ను రామిరెడ్డి, స్వామి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**-పులిగిల్ల నుండి ఉప్పల్ వరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో నూతనంగా బస్సు సర్వీసును ఉప్పల్ నుండి పులిగిల్ల వరకు శుక్రవారం పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించబడిన ఈ బస్సు సర్వీసు కోసం గ్రామ నాయకులు నక్కల మాధవరెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి పులిగిల్లకు బస్సు సర్వీసును పంపించాల్సిందిగా ఫోన్ ద్వారా కోరగా వారు డిపో మేనేజర్ తో మాట్లాడడంతో వెంటనే వారు స్పందించి బస్సు సర్వీసును పునరుద్ధరించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామం నుండి హైదరాబాదుకు వెళ్లడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి ఎమ్మెల్యే ఎంపీ చేసిన కృషికి గ్రామ ప్రజలందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం,మాజీ ఎంపిటిసి బందారు ఎల్లయ్య,పాశం స్వామి,వాకిటి సంజీవరెడ్డి,పైళ్ళ రవీందర్ రెడ్డి బుగ్గ బీరప్ప,పల్సం భాస్కర్,జక్క దామోదర్ రెడ్డి,బుగ్గ మనోజ్,బందారు మైసయ్య,వాకిటి వెంకట్ రెడ్డి,పర్వతం రాజు,పల్లెర్ల యాదగిరి, మారబోయిన రాజు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

**-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి**

**తరంగాలు/నల్గొండ ఆర్సీ:**




ప్రతి మహిళకు రూ.2500 అందజేసి మహిళలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు.గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో నర రాఘవరెడ్డి భవన్ లో ఐద్వా మండల మహాసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్ ఎన్నికల సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణం,గ్యాస్ సిలిండర్ సబ్సిడీని అమలు చేయడాన్ని స్వాగతిస్తూనే ఆ పథకంలో భాగమైన ప్రతి మహిళకు 2500 రూపాయల నగదును అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదన్నారు.వేగవంతంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల విష జ్వరాలు వేగవంతంగా విస్తరిస్తున్నాయని, ప్రభుత్వం తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి చికెన్ గునియా, డెంగ్యూ లాంటి వ్యాధులకు అన్ని ప్రైవేటు దావకానాల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్, ప్రైవేటు దావకానాలు దోపిడీ విష జ్వరాల పేరుతో విపరీతంగా దోపిడీ పెరిగిపోయిందని,అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ దావకానాలో తీవ్రమైన బెడ్స్ కొరత ఉందని విష జ్వరాలపై రోజురోజుకు సమీక్ష సమావేశాలు నిర్వహించి, నివారణకు కృషి చేయాలన్నారు.సంక్షేమ హాస్టల్ లో కనీసం కూడా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి పట్టించుకోవడంలేదని వారన్నారు. కనీస మౌలిక సౌకర్యాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు.హాస్టల్స్ లో రోజువారీగా వైద్యులు పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఐద్వా మండల అధ్యక్షకార్యదర్శిగా బోల్లం వసంత జంజరాల ఉమా, ఉపాధ్యక్షులుగా మంత్రాల మంగమ్మ,మాలే భార్గవి, సహాయ కార్యదర్శి గా సైదమ్మ, పోకల ఝాన్సీ, కోశాధికారిగా భీమగాని విజయలక్ష్మి, తో పాటు 13 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతి,రేణుక, దుర్గ,సైదమ్మ, లక్ష్మి,ఎల్లమ్మ, జానమ్మ, అనిత,ఈరమ్మ,పద్మా, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**రంగారెడ్డి జిల్లా , తరంగాలు**

ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో) లో దసరా నవరాత్రుల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు మరియు వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్ , మున్సిపల్ సిబ్బందికి సొంత నిధులతో నూతన వస్త్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొప్పరి రవి కుమార్ (టోనీ ) పాల్గొన్న కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవతను దర్శించుకున్న ఎంపీ



**మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట తరంగాలు**

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మహిమాన్విత పర్వతాపూర్ మైసమ్మ ఆలయాన్ని గురువారం మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం.. దేవాలయం అర్చకులు ఘనస్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు.మైసమ్మ దేవత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఎంపీ ఆకాంక్షించానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తరంగాలు/సంగెం**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా నిలిచే బతుకమ్మ పండుగలో చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగను సంగెం మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. గ్రామ మహిళలు ఎంతో సుందరంగా రంగు రంగుల దుస్తులను ధరించి, విలువైన ఆభరణాలను ధరించుకొని బతుకమ్మలను తీసుకొని వచ్చారు. రకరకాల పువ్వులతో పేర్చిన బతుకమ్మలను చుట్టూ యువతులు, మహిళలు చిన్నపిల్లలు ఆడి పాడాతు పాయ చెరువు కట్టమీద సందడి చేస్తూ గౌరమ్మను కొలుచుకుంటూ సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఒకరోజు ముందుగానే గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, గ్రామ పంచాయతీ సిబ్బంది బతుకమ్మ ఆడుకునేందుకు లైటింగ్ను, వివిధ సదుపాయాలను కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని కులాల పెద్ద మనుషులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తరంగాలు ప్రతినిధి జఫర్ గడ్ :**

మండల కేంద్రంలోని ఉప్పగల్ గ్రామంలో చివరి రోజైనా తొమ్మిదవ రోజును సద్దుల బతుకమ్మగా నిర్వహిస్తారు .గౌరమ్మకునువ్వులు పెసర్లువేరుశెనగలు పెరుగన్నం బియ్యంతో చేసిన సత్తిపిండి పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పిస్తారు మహిళలంతా ఆడి పాడిన తర్వాత కాలువల్లో కుంట్లలలో చెరువులో నిమజ్జనం చేస్తారు. ఎనిమిది రోజులతో పోలిస్తే 9వ రోజు పేరుచేబతుకమ్మ చాలా పెద్దగా ఉంటుంది.9వ రోజు సాగే సద్దుల బతుకమ్మ చూసేందుకు ఊరు వాడంత ఒకచోటకు చేరుతారు. మహిళలు అందరూ ఉదయాన్నే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకొని ప్రకృతిలో దొరికే పూలన్నింటినీ తెచ్చుకొని బతుకమ్మను పేరుస్తారు.

# ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి

### -ప్రకటించిన టిఎస్ యుటిఎఫ్




**తరంగాలు/నల్లగొండ ఆర్సీ:**
టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోమారు నిలపాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. నర్సిరెడ్డి గత ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారు.వివిధ యాజమాన్యాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజాసమస్యలను కౌన్సిల్ లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరొకమారు శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు తను నిరంతరం ప్రభుత్వ విద్యను కాపాడడం కోసం,ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని,వారి సమస్యలను నిరంతరం శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. విద్యారంగంలో వివిధ స్థాయిలలో ఉన్న ప్రభుత్వ, మోడల్ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవి, కాంటాక్ట్ జూనియర్ లెక్చరర్ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేశానని ఇక మందు కూడా ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం వారి వెంట నిలుస్తానని తెలిపారు.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్స్ సంఘం,పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపక సంఘం,మోడల్ స్కూల్ సంఘం,5 రకాల గురుకుల ఉపాధ్యాయ సంఘాలు మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్,బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్,జనరల్ సొసైటీ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్,అలుగుబెల్లి నర్సిరెడ్డి కి అభ్యర్థిగా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాములు, రాష్ట్ర కార్యదర్శిలు ఈ నాగమణి, రాజశేఖర్ రెడ్డి, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, మైనార్టీ గురుకులాల రాష్ట్ర కన్వీనర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ జనరల్ సొసైటీ గురుకుల జిల్లా బాధ్యులు, పాలిటెక్నిక్ కళాశాల సంఘం బాధ్యులు, టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి





**-రాష్ట్ర మంత్రులు తుమ్మల,పొంగులేటి**
**-సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ యార్డ్ పెండింగ్ పనులు పూర్తి**
**-సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్**
**-రైతులకు పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు**
**-రైతులు లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి**
**-మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన మార్కెట్ కమిటీ పని చేయాలని, రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. గురువారం మంత్రులు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రుల సమక్షంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి.హరినాథ బాబు,ఉపాధ్యక్షులుగా నియమితులైన వి. నరేందర్ రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి పదవులు అందిస్తున్నామని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.గతంలో తనకు పాలేరు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న త్రాగు నీరు,సాగు నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించామని, తిరుమలాయపాలెం మండలంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించడంతో ఎకరానికి కోట్ల రూపాయల విలువ కలిగిందని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు,బ్రిడ్జి లు కట్టామని అన్నారు.ఇంటింటికి నల్లా పెట్టి త్రాగు నీరు అందించామని అన్నారు.కాల్వ క్రింద లేని మండలాలు పామాయిల్ సాగు చేయాలని,రైతులు మరింత లాభం పొందుతారని మంత్రి తెలిపారు.పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నలు వైపులా జాతీయ రహదారి వచ్చాయని,అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని అన్నారు.మార్కెట్ కమిటీ పాలకవర్గ క్రింద వచ్చిన పదవులు రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో వినియోగించాలని అన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్ల మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు.దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు.రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు.క్వింటా కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధరపై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా,పొద్దు తిరుగుడు, కందులు,ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఖమ్మం మార్కెట్ కు వచ్చే ఓవర్ లోడ్ ను మద్దులపల్లి మార్కెట్ గ్రహిస్తుందని అన్నారు. మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ పెండింగ్ పనులు 3 నెలలో పూర్తి చేసి సంక్రాంతి నాటికి మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని అన్నారు.6 నెలల సమయంలో 4 గ్యారెంటీ అమలు చేశామని అన్నారు. 27 రోజులో సుమారు 18 వేల కోట్ల రుణాలు 24 లక్షల మంది రైతులకు మాఫీ చేశామని అన్నారు. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాలు షెడ్యూల్ ప్రకారం చెల్లిస్తే పెండింగ్ రుణమాఫీ నిధులు సైతం ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని వర్గాల విద్యార్థుల కోసం 25 ఎకరాలలో సమీకృత గురుకులాల నిర్మాణం చేస్తున్నామని, శుక్రవారం మొదటి విడత సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి నెలాఖరు నాటికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి , ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల సహాయం అందిస్తామని అన్నారు.చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడా బాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేక సార్లు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించు కోలేదని, తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందని అన్నారు.పేదలకు అండగా ఉండే అంశంలో ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, త్వరలోనే ధరణిని రద్దుచేసి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రవేశపెట్టి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు..

### -శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్

**ఇబ్రహీంపట్నం తరంగాలు**
యాచారం మండలం లోని సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు పూల వేడుకలో ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువతులు, చిన్నారుల ఆటపాటలతో సందడి చేశారు.ప్రపంచమంతా పూలతో దేవుడిని పూజిస్తే.. ఆ పూలనే దేవుడిగా పూజించే బతుకమ్మ పండగ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతుంది. ఈనెల 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు.. చివరి రోజు (నేడు)సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈసందర్భంగా యాచారం మండల మాజి ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## జంగిరి పురంలో ఘనంగా బతుకమ్మ పండుగ



**వనపర్తి తరంగాలు**
వనపర్తి పట్టణం జంగిడిపురము రోడ్ నెంబర్ 4 మహిళలల ఆధ్వర్యంలో గురువారం రాత్రి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ప్రదర్శనగా ఉంచి చుట్టు తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ బొడ్డెమ్మలు కొట్టారు. నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా అబ్బా హేమలత మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. అయితే బతుకమ్మను దేవతగా కొలిచే తెలంగాణలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు మానభంగాలు జరగటం దారుణం అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగిడి వాణి, హేమలత, అనురాధ, సుమిత్రమ్మ, అనంతమ్మ,,హేమ, నాగేంద్రమ్మ,రాధా,రమా, సంధ్య, మౌనిక,పల్లవి, శృతి, వాణి, చిట్టి,వెంకటేశ్వరమ్మ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## 2వ 9వ వార్డులో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

### -ప్రతిరోజు గోపినాథ్ జూవలరి వారు వెండి ప్రతిమల పంపిణీ



**వనపర్తి తరంగాలు**
29 వ వార్డు కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మరియు కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అమ్మవారి పూజ కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు లక్కీ డిప్ ద్వారా 25 మంది మహిళలకు గోపీనాథ్ జ్యువలరీ వారు అమ్మవారి ప్రతిమ గల వెండి నాణ్యాలను బహుమతిగా ఇస్తున్నారు అనంతరం అల్పాహార కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మరియు, గంగవరం శ్యాంసుంధర్ రెడ్డి ,కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, పార్థసారథి గౌడ్, ఈశ్వర్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, భాస్కర్, కవిరాజ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, రాఘవేందర్, వెంకటేశ్వర్లు, మరియు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొంటున్నారు.

## ఇంద్ర కంటి శివకుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.



**తలకొండపల్లి తరంగాలు**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని కాంగ్రెస్ యువ నాయకుడు ఇంద్ర కంటి శివకుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బ్యాంకు లేక గ్రామ ప్రజలు, రైతులు మరియు మహిళా సంఘాలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ మల్లు రవి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొండలపల్లి శ్రీధర్ రెడ్డి, సురేష్ ముదిరాజ్, యువకులు మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## పువ్వులనే పూజించే అరుదైన పండుగ బతుకమ్మ

### - మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం , తరంగాలు**
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పువ్వులతో పూజించడం కాకుండా, పువ్వులనే పూజించే అరుదైన, అపురూపమైన పండగ బతుకమ్మ అని మంచిరెడ్డి పేర్కొన్నారు. విభిన్నమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప వేడుక మన బతుకమ్మ పండుగ అని మంచిరెడ్డి కిషన్ రెడ్డి కొనియాడారు. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి.. గత ఎనిమిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో సంబురంగా జరుపుకున్న బతుకమ్మ పండగ.. నేడు తొమ్మిదవ రోజుకు చేరుకుంది. తెలంగాణ మహిళలకు, ఆడపిల్లలకు ఎంతో ప్రీతిపాత్రమైన సద్దుల బతుకమ్మ పండుగ నేడు. జిల్లా ప్రజలకు బతుకమ్మ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు అని మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# దసరా రోజు నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పాత లో లెవల్ క్యాజ్ వే నుంచి రాకపోకలు ప్రారంభించాలి

-రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల

-నిర్దేశిత గడువు లోగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** దసరా పండుగ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి దగ్గర పాత లో లెవల్ క్యాజ్ వే డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేసి,రాకపోకలు ప్రారంభించాలని,ఆ దిశగా పనులను అక్టోబర్ 11 సాయంత్రం లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, ఖమ్మం పట్టణంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో పర్యటించి టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు ఒక కోటి 90 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు త్వరగా,నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జిని యధాస్థితికి తీసుకొని వచ్చేందుకు అప్పగించిన నిర్దేశిత గడువు 100 రోజుల లోగా పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందుల పరిష్కారం దృష్ట్యా ప్రకాష్ నగర్ వద్ద ఉన్న పాత లో లెవల్ క్యాజ్ వే డైవర్షన్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలన్నారు.పనులు అక్టోబర్ 11 లోగా పూర్తి చేసి,పండుగ రోజు నుండి వాహనాల రాకపోకలు జరిగేలా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ లు,ఆర్ అండ్ బి డిఇ చంద్రశేఖర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రతన్ నవల్ టాటా అకాల మరణం భారత దేశానికి తీరని లోటు

-రాయిపల్లి గ్రామ యువత

-ఘనంగా టాటా చిత్ర పటానికి నివాళులు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి గ్రామంలో గురువారం రోజు పద్మవిభూషణ్ రతన్ నవల్ టాటా అకాల మరణం భారత దేశానికి తీరని లోటని రాయిపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో ఆయన చేసిన ఎన్నో గొప్ప పనుల గురించి గుర్తు చేసుకొన్నారు. ఆయనని ఆదర్శంగా తీసుకొని యువత ఆ బాటలో నడవాలి అని కోరుకొని ఆయన చిత్ర పటానికి రాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

# శ్రీ కనకదుర్గ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనమిదవ రోజు శ్రీ దుర్గాభవాని అలంకరణతో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్ రెడ్డి-సుగంధిని దంపతులు మాట్లాడుతూ పూర్వకాలంలో మా తాతలు నిర్మించిన దేవాలయం జీర్ణోద్ధరణ జరిగిందని అట్టి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రతిష్ట చేశామని, ఈ సంవత్సరములో ప్రథమంగా ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను చేపట్టామని తెలిపారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారని తెలిపారు. గ్రామం మధ్యలో నిర్మించిన ఈ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారని తెలిపారు.ఈ రోజు పూజలలో యాస కృష్ణారెడ్డి దంపతులు ,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, కోల లక్ష్మయ్య దంపతులు, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, ఎలగందుల మహేష్, జక్క శివారెడ్డి, సోలిపురం పుల్లారెడ్డి, తదితరులు పూజలలో పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ఆలేరు ఎమ్మెల్యే సౌజన్యంతో కోలాట బృందానికి చీరల పంపిణీ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపాడు గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ మరియు ఆలేరు ఎమ్మెల్యే సౌజన్యంతో పల్లెపాడు కోలాట బృందానికి చీరలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరియు సిపిఐ ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే తో జమ్మి మొక్క నాటించిన వన ప్రేమికుడు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామం లోని అంబేద్కర్ సెంటర్లో చెరువు కట్టమీద నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ వారి సమక్షంలో జాతీయ అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఎమ్మెల్యే చేతుల మీదుగా జమ్మి చెట్టు మొక్క నాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడతూ ఈ జమ్మి మొక్క చెట్టు భవిష్య తరాలకు ఉపయోగపడుతుందన్నారు. సమ్మయ్య చేసే సామాజిక సేవను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి బతుకమ్మ నిదర్శనం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా తోటి మహిళలతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చిన భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి బతుకమ్మ నిదర్శనమని పతియేట బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ, జానమ్మ, నవనీత, పుష్పలత, ధనలక్ష్మి, పారిజాత, సత్తమ్మ,దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

-ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండు నవీన్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత దగ్గర బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దండు నవీన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రతీ ఏటా పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగా వైభావంగా దుర్గామాత ఏర్పాటు పూజలు ఘనంగా నిర్వహిస్తారు. ఈసారి కూడా ఘనంగా ఏర్పాటు చేశారు. దుర్గామాత ఆశీస్సులతో దీవెనలతో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.

# అమ్మవారి మేలుకొలుపు ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాదేవపురం మాత యోగ అన్నపూర్ణనేశ్వరి దేవాలయంలో అమ్మవారి మేలుకొలుపు ఉత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు.ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పత్తి సతీష్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారులి

# ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని అరికట్టండి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** అనుమతులు లేని ల్యాబ్ లు, మెడికల్ షాపులను సీజ్ చేయాలనీ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్ ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని అరికట్టాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులకు ఏదైనా ఆరోగ్యం బాగాలేదని వెళితే అతని ఇల్లు గుళ్ళ అయ్యే పరిస్థితి అని అన్నారు.పేదవాడి అనారోగ్య పరిస్థితులను క్యాచ్ చేసుకునేందుకు పట్టణంలో పుట్టగొడుగులా ఆసుపత్రులు వెలుస్తున్నాయని అన్నారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమతులు లేని రోగనిర్ధారణ కేంద్రాలు (ల్యాబ్ లు) ఎన్నో నడుస్తున్నాయని,ఫార్మసిస్టులు లేకుండానే హాస్పిటల్ అనుబంధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు.ధనార్జనే ధ్యేయంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వైద్యానికి సంబంధించిన ధరల వినియోగ పట్టికను ఆసుపత్రి ఆవరణలో డిస్ప్లేలో ఉంచాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఎంఐఎం నల్గొండ జిల్లా కార్యదర్శి ఫరూక్ బి.ఎం.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కన్వీనర్ శంకర, పోతుగంటి సంజీవ్, శరత్ కుమార్ మంద శేఖర్ ఎస్కే కాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** తెలంగాణఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగామారగొని శ్రీనివాస్ గౌడ్ ను రెండవసారి నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మారగొని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో రెండవసారి మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యమకారుల సమస్యల పరిష్కారంకై కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

# గుర్తు తెలియని వృద్ధురాలి మృతి-పోలీసుల విజ్ఞప్తి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పై ఫోటోలో కనిపిస్తున్న సుమారు 65 ఏళ్ల వయస్సు గల వృద్ధురాలు కొంతకాలంగా బస్టాండ్ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ ఉండేది. గత నెల 27వ తేదీ నాడు ఆమె అకస్మాత్తుగా అస్వస్థతకు గురై అపస్మారస్థితిలో పడిపోయింది. చుట్టుపక్కల ఉన్న వారు 108 అంబులెన్స్ కు సమాచారం అందించి, ఆమెను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరుసటి రోజు ఆమె మృతి చెందింది.ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి మార్చురీ లో ఫ్రీజర్ లో ఉంచారు. ఈ వృద్ధురాలి గురించి ఏవైనా సమాచారం తెలిసిన వారు తక్షణం కింద పేర్కొన్న ఫోన్ నంబర్లకు తెలియజేయగలరు.సి.ఐ మిర్యాలగూడ 2టౌన్ పోలీస్ స్టేషన్: 8712670150

తరంగాలు
Tharangalu Daily News Paper

# మహాగౌరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**-ప్రత్యేక పూజలు.. అన్నదానం చేస్తున్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**

**కడ్తాల్ తరంగాలు**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కడ్తాల్ పాల శితిలీకరణ కేంద్రం ఆవరణలో ప్రతిష్టించిన అమ్మవారికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహా గౌరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా వర్షాలు కురిసాయని అమ్మవారి కృప భక్తులపై ఎల్లవేళలా ఉండాలని గంప వెంకటేష్ గుప్తా ఆకాంక్షించారు. ప్రస్తుత వరి ధాన్యం కొనుగోళ్ల సీజన్లో అమ్మవారు రైతులకు నష్టం కలిగించకుండా చూడాలని వేడుకున్నారు. ఈ సంవత్సరం ప్రజలందరూ సుఖసంతోషాలతో పిల్లాపాపలతో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రతి ఒక్కరి ముఖాల్లో అమ్మవారు ఆనందం నింపాలని అమ్మవారికి మొక్కుకున్నట్లు గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. అనంతరం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ ఎనుమల్ల రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహేష్, గౌరవ అధ్యక్షుడు గంప శ్రీనివాస్ గుప్తా, నాయకులు జోగు వీరయ్య, వెంకటేష్, మంగళపల్లి నరసింహ, మహేందర్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు సాయి ప్రభు, రవీందర్ రెడ్డి, గుద్దేటి సాయి, ఊర వెంకటేష్, బి వీరేష్, చాట్ల వెంకటేష్, సీఈఓ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


భక్తులకు అన్నదానం చేస్తున్న సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్


బోడజానంపేట గ్రామానికి చెందిన లక్కుమల్ల యాదయ్య గారు హైస్కూల్ టీచర్ గా ఉద్యోగం సంపాదించినందున బోడజానంపేట మాజీ సర్పంచ్ గారు చంద్రకళ బాలయ్య గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించటం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండలం అధ్యక్షులు బాలయ్య గారు,మండలం యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్ గారు, మైనారిటీ నాయకులు మహ్మద్ పాషా గారు, చంద్రకాంత్ గారు,రిటైర్డ్ టీచర్స్ ఐన అర్జునప్ప గారు, జనార్దన్ గారు, వెంకటయ్య గారు, సిద్దార్థ్ గారు పాల్గొన్నారు

# పొడిచేడు లో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు



**మోత్కూరు తరంగాలు**
మోత్కూర్ మండలంలోని పొడిచేడు గ్రామంలో కనకదుర్గ ఆలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఎనమిదవ రోజు అమ్మవారి అలంకరణ శ్రీ దుర్గా దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు వసంతరావు దుర్గా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించా

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

# కార్యక్రమాన్ని పరిశీలించిన -కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**-ఉత్సాహంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి- తెలంగాణ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలి- నియోజకవర్గ ఇన్చార్జ్ ,కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి తరంగాలు**
శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మియాపూర్ డివిజన్ , హైదర్ నగర్ , లింగంపల్లి డివిజన్లలలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, మరింత వేగవంతం చేయాలని సూచించడానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా కార్యకర్తలను కలుస్తూ సభ్యత్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండ విశ్వ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గ ముఖ్య నాయకులు విధిగా 500 వందలకు మించకుండా సభ్యత్వ నమోదు చేపట్టాలని, రాష్ట్రంలోనే శేర్లింగంపల్లి నియోజకవర్గం నమోదు కార్యక్రమంలో ముందు వరుసలో ఉంచాలని కోరారు. నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరిగి స్వచ్ఛందంగా ప్రజలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రవి కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, మణి భూషణ్, నాగుల్ గౌడ్, రవీందర్రావు, మాణిక్ రావు ,నవీన్ గౌడ్ ,అరుణ్ కుమార్, ఎల్లేష్ ,నర్సింగ్ యాదవ్ ,నరసింహ చారి, లక్ష్మణ్ గణేష్ ,రాజేష్ మొదలగురు పాల్గొన్నారు.




# కళాకారులను సన్మానించడం మన అందరి బాధ్యత

**– ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**




**ఎల్బీనగర్ తరంగాలు**
కళాకారులను సన్మానించడం మన అందరి బాధ్యత అని ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. బుధ వారం శ్రీ త్యాగ రాజ గానసభ లో జరిగిన శిఖరం ఆర్ట్స్ థియేటర్ మరియు ఉప్పల ఫౌండేషన్ నిర్వహణలో మరియు కృష్ణ ఆధ్వర్యంలో భాగంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నమోస్తు దుర్గే విజయ నంది సంగీత నాట్య పరిమళం పుష్కరాల ప్రదానం కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి. తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కళాకారుల కోసం అవార్డులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారుఅవార్డ్ గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా ఆదుకుంటుంది అని ఆయన అన్నారు.
తెలంగాణ కళాకారులకు పుట్టినిల్లు అని ఆయన అన్నారు.

# ఘనంగా 53వ మెన్ అండ్ ఉమెన్ సీనియర్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2024 ప్రారంభం..





**ఎల్బీనగర్తరంగాలు**
తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరులో 53వ మెన్ అండ్ ఉమెన్ సీనియర్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ - 2024 ఆర్.ఆర్.డి.హెచ్ అసోసియేషన్ అఫిలియేట్ టు తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి, సూదిని పద్మా రెడ్డి హాజరై 53వ మెన్, ఉమెన్ సీనియర్ ఇంటర్ డిస్టిక్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2024ను ప్రారంభించారు. నిర్వాహకులు రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సోలిపురం వెంకట్రాంరెడ్డి, హ్యాండ్ బాల్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ సి. తిరుమల రెడ్డి, ఆధ్వర్యంలోఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ టోర్నమెంటుకు విచ్చేసిన ఉమ్మడి పది జిల్లాల హ్యాండ్ బాల్ క్రీడాకారులందరికీ శుభాభినందనలు తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ లో 53వ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో, ఉత్సాహంగా పాల్గొని రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ వాళ్లు సంతృప్తి కలిగేటట్టు మీ ప్రదర్శన ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఒక జాతీయ ఛాంపియన్షిప్ కు టీం కూడా సెలెక్ట్ అవుతుందని మంచి ప్రదర్శన ఇచ్చి మన తెలంగాణ రాష్ట్రం జాతీయస్థాయిలో పేరు తీసుకురావాలని హ్యాండ్ బాల్ అసోసియేషన్కు ఛాంపియన్షిప్ గా నేషనల్ చాప్టర్ గా ఎమర్జయితే మంచిదని మీ అందరిని కోరుకుంటున్నాను అని తెలిపారు. క్రీడలు జీవితంలో ఒక భాగంగా క్రీడాకారులు తీసుకోవాలి, మీ ఆయురారోగ్యాలు పెంపొందాలంటే మీరు ఉత్తమమైనటువంటి పౌరులుగా ఎదగాలంటే మీకు ఆరోగ్యం ముఖ్యం ప్రతిరోజు పాఠశాల, కాలేజీ, యూనివర్సిటీలో గాని ఒక గంట సేపు క్రీడా ప్రక్రియలో పాలు పంచుకున్నట్లయితే మీరందరూ ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని వివిధ రకాలైనటువంటి ప్రలోభాలకు లోన్ కాకుండా దేశ భావి పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ మూడు రోజులు జరిగే క్రీడలో మంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను జాతీయస్థాయికి ఎంపిక చేయడం జరుగుతోందని తెలిపారు. జాతీయస్థాయిలో మీ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ క్రీడాకారులుగా తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను తీసుకొస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ మూడు రోజులు కార్యక్రమం సంపూర్తిగా జయప్రదం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగం, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, కౌశిక ఐలయ్య, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ పనుల మార్కెట్ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్, జాయింట్ సెక్రెటరీ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా శ్యామల పవన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, బాచారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉమ్మడి పది జిల్లాల హ్యాండ్ బాల్ అధ్యక్షులు, కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం 11,అక్టోబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సుస్థిర సమగ్రాభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి తరంగాలు**
పెద్దమందడి,ఖిల్లా ఘణపురం మండలాలతో నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీ ఏర్పాటుమరియు డిజిటల్ కార్డు ద్వారా సంక్షేమ పథకాలఅమలు ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల సుస్థిర,సమగ్ర అభివృద్దే పరమావధిగా పాలన చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల లో ఎమ్మెల్యే. ఉమ్మడి మహబూబ్ నాగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు పలు కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నారు. ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ,సహకార పరపతి సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు వెంకటాం పల్లి గ్రామంలో సాగర కమ్యూనిటీ భవనం ఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు. దేశం గొప్పపరిశ్రామిక,సామాజిక వేత్త రతన్ టాటాను కోల్పోవడం బాధకరమన్నారు. ఆయన మృతి పట్ల నిమిషం మౌనం పాటించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. వనపర్తి నియోజకవర్గం లో సుమారు నాలుగు లక్షల జనాభా,దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. పెరుగుతున్న జనాభాకానుగూణగంగా రైతుల సౌకార్యార్థం ఖిల్లా ఘనపురం,పెద్ద మందడి మండలలాలకు మరో వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సుముఖత చూపారని తెలిపారు వనపర్తి నియోజకవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ని నిరవేరుస్తు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామన్నారు. బి మహిళలను కోటిశ్వరూలుగా చేయాలనీ,మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన లో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాధ్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదని,కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**-బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కెసిఆర్ దే**
**-బిఆర్ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల శారద**



**వనపర్తి తరంగాలు**
బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా 22వ వార్డ్ గణేష్ నగర్ లో మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద ఆధ్వర్యములో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి.పలు రకాల పూలతో బతుకమ్మను అలకరించి వార్డు మహిళలు బుడ్డెమ్మ కొడుతూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నందిమళ్ళ.శారద మాట్లాడుతూ పూర్వపు నుండి బతుకమ్మ పండుగ ఉండినా తెలంగాణ ఉద్యమంతో మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వాన్నికి తెలియజేసిన కె.సి.ఆర్ ఈ పండుగను విశ్వవ్యాప్తం చేశారని అన్నారు.ఈ విజయదశమి ప్రజలకు అన్ని విధాలుగా విజయాలు అందించాలని కోరుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బండారు భాగ్యమ్మ,నీలమ్మ, లలితమ్మ, ఇందిరమ్మ, శాంతమ్మ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగిరెడ్డి వాసంతి



**వనపర్తి తరంగాలు**
నవరాత్రుల సందర్భంగా గురువారం సింహ యువత ఆధ్వర్యములో పాన్ గల్ రోడ్డు నెహ్రూ కమ్యూనిటీ హాలు లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని బి. ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.శారద అశోక్ ఆహ్వానం మేరకు దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ దశమి దసరా సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ,ఐకమత్యంగా ఉండేలా ఆశీర్వదించాలని అమ్మ వారిని కోరుకున్నారు.పూజలో కూర్చున్న దంపతులు నందిమల్ల.శారద అశోక్ మరియు అనితా తిరుపతయ్యలు వాసంతిని ఘనంగా సన్మానించారు.అమ్మవారిని ప్రతిష్టించిన సింహా యువత సభ్యులను వాసంతి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింహా యువత కె.రవి,కార్తీక్,మహేష్,బాగ్యమ్మ,నీలమ్మ,మణెమ్మ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా భర్తీ చేయండి

**-టీ టీ యూ నాయకులు**



**వనపర్తి తరంగాలు**
జిల్లాలో 2024 నియామకం అయ్యే ఉపాధ్యాయులను పాఠశాల ల అవసరాలకు అనుగుణంగా భర్తీ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ వనపర్తి జిల్లా శాఖ తరపున జిల్లా విద్యాశాఖ ఇన్చార్జి వీర శేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అధ్యక్షులుఅనిల్ కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్కసారి గతంలో పిల్లలు తక్కువగా ఉన్నచోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు పిల్లలు ఎక్కువగా ఉన్న చోట తక్కువ మందు ఉపాధ్యాయులు కనబడుతుంటారని పాఠశాలలో ఉన్న ఖాళీలకు విద్యార్థులకు అవసరమున్నటువంటి సబ్జెక్టులకు మ్యాచ్ అయ్యే విధంగా నియామకాలు జరిపితే బాగుంటదని ముందుగానే ఈ వినతిపత్రం ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బి ప్రతాప్ రెడ్డి, ఏదుల మండలం అధ్యక్షులు ప్రకాశ్ , రాజు తదితరులు వారి వెంట ఉన్నారు.

## దుర్గామాత కు ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం తరంగాలు**
యాచారం మండలం మాల్ కోటమైసమ్మ వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత కు మాల్ మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాధ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలపై వివక్ష తగదు బాలికలను కాపాడుకుందాం..

**-మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీవాణి,సలోమి**




**వనపర్తి తరంగాలు**
ఆడపిల్లల పట్ల వివక్ష తగదని బాలికలను కాపాడుకుందామని వనపర్తి జిల్లా మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీవాణి, సలోమీలు అన్నారు.ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో భాగంగా గురువారం వనపర్తి లోని సుధా నర్సింగ్ హోమ్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఆడ బిడ్డను చదివించాలని నేడు అన్ని రంగాలలో వారే ముందుంటున్నారని అన్నారు. ఆడపిల్లలు పుట్టిన మరియు కడుపుతో ఉన్న మహిళలకు ఆడపిల్లల పుట్టుక పట్ల భయాందోళన వద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ , సంరక్షణ కోసం ఎన్నో రకాల పథకాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామీణ అభివృద్ధి శాఖ నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ఆడపిల్ల విషయంలో ఎవరైనా కుటుంబ సభ్యులు తక్కువగా చేసి చూసిన హింసకు గురి చేసిన ఆడపిల్ల వద్దనే అబార్షన్ చేయించాలని ప్రయత్నం చేసిన గృహహింస నిరోదక చట్టం-2005, PCPNDT act -1994 ప్రకారం శిక్షలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమాలలో సుధా నర్సింగ్ హోమ్ వైద్యులు, సిబ్బంది, చికిత్స్ పొందుతున్న బాలింతలు, గర్భిణిలకు వారితో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం ముఖ్యం

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి తరంగాలు**
దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు తమ విధులతో పాటు, ఆరోగ్యం పైనా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి హాలులో ఐ డి ఓ సి లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేసారు. ఆరోగ్యం, దాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను, జీవనశైలి, ఆహారపు అలవాట్లను తెలుపుతూ చక్కటి ప్రెజెంటేషన్ ఇచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. నిత్యం వ్యాయామం కోసం కొంత సమయాన్ని కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏదైనా చేయగలమని సూచించారు. ఇప్పుడు మనం అవలంబించే అలవాట్లే వృద్ధాప్యంలో మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని చెప్పారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో ఉండే ఒత్తిడులను ఎదుర్కొనేందుకు ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన

**-ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**
**-బతుకమ్మ.... బతుకునిచ్చే పండుగ**
**-ఆడపడుచుల అపురూప పండుగ**
**-ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆ పువ్వులనే దేవతగా పూజించే అతి గొప్ప పర్వదినం బతుకమ్మ: పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి తరంగాలు**
సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయ నగర్ కాలనీ లో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మహిళ సోదరీమణులతో కలిసి పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొనారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ఆచార ,సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని ,అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.




## పాపులర్ డిస్ట్రిబ్యూషన్ హౌస్‌కు అనన్య నాగళ్ల పొట్టేల్ పంపిణీ హక్కులు

టాలీవుడ్ బ్యూటీ అనన్య నాగళ్ల  ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం పొట్టేల్ . 'సవారీ' ఫేం సాహిత్ మోతు?రి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథాంశంతో వస్తోన్న ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీంతాజాగా పొట్టేల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ నైజాం పంపిణీ హక్కులను పాపులర్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూలర్స్ ఎల్‌ఎల్‌పీ దక్కించుకుంది. ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ చిత్రాన్ని మైత్రీ టీం విడుదల చేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. పొట్టేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి మేక సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక గుర్రంగట్టు ప్రాథమిక పాఠశాల ముందు అనన్య నాగళ్ల తన కుటుంబంతో దిగిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. పొట్టేల్‌తో మనుషులకు ఉన్న అనుబంధం.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను హైలెట్ చేస్తున్న దృశ్యాలు.. వేడుకల్లో అమ్మవారి ముందు పొట్టేల్‌ను బలి ఇవ్వడం, జోగిని రంగం లాంటి అంశాల సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీని ఎన్‌ఐఎస్‌ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఇకపై సామ్ టాలీవుడ్ పై కూడా ఫోకస్ చేస్తారా.?



చాలా రోజుల తర్వాత హైదరాబాద్‌కు వచ్చారు సమంత.. మరి ఆమె ఏం మాట్లాడారు.? మళ్లీ తెలుగు సినిమాలు చేస్తారా లేదంటే చుట్టపు చూపుగానే ఇలా హైదరాబాద్‌కు వచ్చారా.? అసలు స్యామ్ ఏం ప్లాన్ చేస్తున్నారు.? ఈ భామ కోసం మన దర్శకులు మళ్లీ కథలు రాయొచ్చా.?ఇకపై రెగ్యులర్‌గా సమంతను టాలీవుడ్‌లో ఎక్స్‌పెక్ట్ చేయొచ్చా.? సమంతను టాలీవుడ్ దాదాపు మరిచిపోయింది.. అలాగే సమంత కూడా తెలుగు ఇండస్ట్రీని ఆల్‌మోస్ట్ దూరం పెట్టేసారు. ఈ రెండూ తెలియకుండానే  జరిగిపోతున్నాయి.తాజాగా జిగ్రా ప్రీ రిలీజ్‌లో త్రివిక్రమ్ కూడా ఇదే మాట అన్నారు. అప్పుడప్పుడూ హైదరాబాద్ వస్తూ పోతుండండి.. మీరు రావట్లేదనే మేం కూడా కారెక్టర్స్ రాయట్లేదన్నారు గురూజీ. కొన్ని నెలలుగా ముంబైలోనే ఉంటున్నారు సమంత. అక్కడే బిజీ అయిపోయారు.వెబ్ సిరీస్‌లు, సినిమాలు చేస్తూ పూర్తిగా తెలుగు ఇండస్ట్రీకి దూరం అయిపోయారు. ఇలాంటి సమయంలో జిగ్రా ప్రీ రిలీజ్ కోసం హైదరాబాద్ వచ్చారీమె. చాలా రోజుల తర్వాత స్యామ్ రావడంతో.. ఫ్యాన్స్ కూడా ఆమెను చూసి ఖుషీ అయిపోయారు.సమంత ప్రస్తుతం హిందీలోనే నటిస్తున్నారు.. కనీసం తమిళ సినిమాలు కూడా చేయట్లేదు. ఇక తెలుగు సినిమాలైతే దాదాపు మరిచిపోయారు. తాజాగా త్రివిక్రమ్ కామెంట్స్‌తో సమంత మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ చేస్తారా అనేది ఆసక్తికరమే.గతంలో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అ..ఆ సినిమాలు వచ్చాయి. త్రివిక్రమ్ త్వరలోనే అల్లు అర్జున్‌తో ఓ పాన్ ఇండియన్ సినిమా చేయబోతున్నారు. దీని ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తుంది.ఇందులో ఓ హీరోయిన్‌గా సమంతను తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే నిజమైతే స్యామ్‌కి ఇంతకంటే బెస్ట్ కమ్ బ్యాక్ ఉండదు. బన్నీతోనూ సన్నాఫ్ సత్యమూర్తితో పాటు పుష్పలో ఓ స్పెషల్ సాంగ్ చేసారు సమంత.



## స్మోకింగ్ చేస్తూ కెమెరాకు చిక్కిన విష్ణుప్రియ

బిగబాస్ తెలుగు సీజన్ 8  అనుకున్న విధంగానే రోజుకో మలుపు తిరుగుతూ ఉంది. సెప్టెంబర్ 1న మొదలైన ఈ రియాలిటీ షోకు వచ్చిన 14 మందిలో ఆరుగురు ఎలిమినేట్ అయి ఇంటికి వెళ్లిపోయారు. ఆపై అంతకుముందు సీజన్‌లలో పాల్గొన్న వారు 8 మంది కొత్తగా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వడంతో హౌజ్ ఇప్పుడు కంటెస్టెంట్స్‌తో కలకలలాడుతుంది. వాళ్లు రాగానే ఎలిమినేషన్ జరగడం రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం కూడా జరిగిపోయి మళ్లీ అంతా నార్మల్ గేమ్‌కు వచ్చారు. అయితే ముఖ్యంగా ఈ సమయంలోనే హౌజ్‌లోని మెంబర్స్ నడవడికను బిగ్‌బాస్ యావత్ రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతోంది. ఇక కంటెస్టెంట్స్ తమ ఓపికను,అలవాట్లను కంట్రోల్ చేసుకోలేక తమ వాస్తవ ప్రవర్తనతో అడ్డంగా బుక్ అవుతున్నారు. రెండు వారాల క్రితం ఇద్దరు మేల్, ఫిమేల్ కంటెస్టెంట్స్ మధ్య ఏదో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో రచ్చ కాగా తాజాగా విష్ణుప్రియ ఆ లిస్టులో చేరింది. ప్రస్తుతం ఈ సీజన్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, ప్రజల్లో గుర్తింపు ఉన్న యాంకర్ విష్ణుప్రియ పొగ తాగుతూ కెమెరాలకు చిక్కింది. ఇటీవల హౌజ్‌లోకి వచ్చిన అనంతరం ఓ ఎపిసోడ్‌లో నిఖిల్ మణికంఠను అమాంతం ఎత్తుకెళ్లి స్విమ్మింగ్ ఫూల్ పడేస్తున్న సమయంలో బ్యాగ్రౌండ్‌లో ఉన్న స్మోకింగ్ జోన్‌లో విష్ణుప్రియ సిగరెట్ తాగుతూ కనిపించింది. అయితే, అక్కడున్నది సీత అని కొందరు డౌట్ పడినప్పటికీ ఆరోజు ఎపిసోడ్‌లో విష్ణుప్రియ ధరించిన బ్లాక్ అండ్ వైట్ బుల్లి గౌను బట్టి అక్కడున్నది విష్ణు ప్రియనే అని నిర్ధారణ చేస్తున్నారు.

## నా కూతురు ఫేవరెట్ సాంగ్  అదే



బాలీవుడ్ నటి అలియా భట్ విపరీతమైన పాపులారిటీ సంపాదించుకుంది. చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. అలియా భట్ నటించిన 'జిగ్రా' ఈ వారం విడుదలవుతోంది. ఈ చిత్రానికి అలియానే నిర్మాత కూడా. ఈ మూవీ పాన్ ఇండియా చిత్రం అలాగే తెలుగులో కూడా డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో 'ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్' విడుదల చేస్తోంది. అక్టోబర్ 11న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కోసం అలియా భట్ హైదరాబాద్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అలియా భట్ తెలుగు ప్రేక్షకులకు కొత్త కాదు. ఆమె నటించిన 'బ్రహ్మాస్త్ర' చిత్రం తెలుగులో డబ్‌గా విడుదలైంది. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్‌ఆర్‌ఆర్'లో అలియా నటించింది. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత అలియా సినిమా తెలుగులో విడుదల కావడం ఇదే తొలిసారి.ఈ కారణంగానే హైదరాబాద్‌లో జరిగిన 'జిగ్రా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అలియా భట్ హాజరైంది. ఈ కార్యక్రమానికి సమంత, రానా అతిథులుగా హాజరయ్యారు.  ఈ క్రమంలోనే ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని 'నాటు నాటు..' పాట గురించి అలియా మాట్లాడింది. మా ఇంట్లో ఎప్పుడూ నాటు నాటు పాటలు ప్లే చేస్తూ ఉంటాం. మా కూతురు రాహా ఈ పాటకి పెద్ద ఫ్యాన్. ఆమెకు పాటలు వినడమే కాదు, డ్యాన్స్ చేయడం కూడా ఇష్టం. నాటు నాటు పాటకు డ్యాన్స్ కూడా చేస్తుంది. కాబట్టి ఆ పాట నాకు చాలా ప్రత్యేకం' అని చెప్పింది అలియా. అలియా భట్ నటించిన 'రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ' గతేడాది విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రెగ్నెన్సీ తర్వాత అలియాకు పెద్దగా బ్రేక్ తీసుకోలేదు. ఇప్పుడు ఆమె నటించిన 'జిగ్రా' విడుదలవుతోంది. ఇది కాకుండా సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వంలో 'లవ్ అండ్ వార్' అనే సినిమాలో నటిస్తోంది అలియా.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com